
# మగాడు

## కథ



"సునీతా! మనుషులు దూరమైనప్పుడే మమతలు పెరుగుతాయంటారు! నీ ఎడబాటులోనే నీ విలువ నాకు తెలిసింది. నేనెంత మూర్ఖంగా ప్రవర్తించానో తెలిసి సిగ్గు పడ్డాను."

న్యాయపతి కమలారాంజీ

"ఆ హంసల డిజైనున్న చీర కట్టుకో. అది బాగుంటుంది!"

"ఏదీ మొన్న పండక్కి మీరు కొన్నదా?"

"ఆఁ అదే. పెద్దపెద్ద హంసలున్నది...లేత పసుపుపచ్చది. అది బ్రహ్మాండంగా వుంటుంది."

"అదా. అదెందుకు? ఇది కట్టుకుంటాను. ఇటు చూడండి. ఈ చిన్నచిన్న పువ్వులున్న ఎర్రచీర బాగులేదూ? ఇది ఎంతో బాగుంది. ఇది కట్టుకుంటానండీ."

"ఛ. అదేంబాగుంది? ఎర్రగా నెత్తురులాగ రంగు అదీను. నేను చెప్పిన చీర కట్టుకో."

"ఊహుఁ. అదొద్దు. నేను ఈ చీరే కట్టుకుంటాను. నాకు అది అంత నచ్చలేదు!"

"అదేమిటి! ఆ చీర నచ్చలేదా? తెచ్చినప్పుడు అది బాగుందన్నావు!"

"అవును. తేగానే నచ్చలేదని చెప్పేస్తే మీరేం అనుకుంటారోనని అలాగన్నాను. అంతేగాని నాకు నిజంగా ఆ చీర నచ్చలేదు. ఆ చీరా కట్టుకుంటాను లెండి- మరెప్పుడైనా. ఇవాళ మాత్రం నాకు నచ్చిన చీర కట్టుకోనివ్వండి."

"ఎందుకంత మొండితనం నీకు? నేను చెప్పిన చీర కట్టుకుంటావా! లేదా? నువ్వు తీసిన చీర ముందు బీరువాలో వుంచు. ఈ పసుపు పచ్చని చీర కట్టుకో. త్వరగా. అవతల టైము అయిపోతున్నది!"

"నాకు మొండితనం ఏమిటి? చీర కట్టుకునేది నేనా? మీరా? నా ఇష్టం వచ్చిన చీర కట్టుకోవడానికి మధ్యన మీ పంతం ఏమిటి?

"పంతం నాదా? నీదా? నేను చెప్పిన చీర కట్టుకో. మరి అడ్డదిడ్డంగా వాదించకు. నాకు వళ్లుమండిపోతుంది!"

"పంతం నాదా? ఎందుకు అనవసరంగా వాదిస్తారు? మీ బట్టల విషయంలో నేనెప్పుడైనా ఇంత గొడవ చేసానా? మీరేది కట్టుకున్నా నేనేమైనా అంటున్నానా?"

"నేను మగాణ్ని! నేనెలా వున్నా బాగుంటాను. అయినా మగాళ్ల బట్టల విషయం వేరు. ఎలా వున్నా ఫర్వాలేదు."

"మేం మాత్రం ఏది కట్టుకుంటేనేమిటి?"

"ఏది కట్టుకుంటేనేమిటి అన్నప్పుడు నేను చెప్పిందే కట్టుకోవచ్చుగా. ఈ వాదనంతా దేనికి?"

"ఎవరు వాదించారు?"

"నువ్వే!"

"నేనేం వాదించలేదు."

"పోనీ వాదించకపోతే నేను చెప్పిన చీరే కట్టుకో. నా మాట విను. అనవసరంగా నాక్కోపం తెప్పించకు."

"ప్రతీ విషయంలోనూ మీ మాటే వింటున్నాను. అయినా అలా అనేస్తారు!"

"నా మాట వింటున్నానన్నావుగా. అందుకే ఇప్పుడు కూడా నా మాట విను. నేను చెప్పిన చీరే కట్టుకో".

"అబ్బ. ప్రతీదీ మీ మాటే అయిపోవాలి. ఎప్పుడూ మీరు చెప్పినట్టు నేను వినడమేగాని నేను చెప్పినట్టు మీరెప్పుడైనా విన్నారా?"

"ఏమిటీ?! నువ్వు చెప్పినట్టు నేను వినాలా? బాగుంది వరస. నేను నీకు మొగుణ్ణా! నువ్వు నాకు మొగుడివా? పెళ్లాం మొగుడి మాట వినితీరాలి!"

"ఎక్కడైనా వుందా అలాంటి రూలు?"

"ఆఁ వుంది. నిక్షేపంలా వుంది. మా వంశంలో ఇప్పటిదాకా మొగుడికి ఎదురుచెప్పే పెళ్లాలు లేరు. నువ్వు అనవసరంగా నా పరువు తియ్యకు. చెప్పినట్టు వినడం నేర్చుకో. వెధవ ఆర్గ్యుమెంట్లూ నువ్వూనూ. చదువుకున్నానని పొగరు నీకు. అందుకే అసహ్యం నీతో ఎక్కడికి వెళ్లాలన్నా!" విసురుగా అక్కడ్నుంచి వెళ్లిపోయాడు శ్రీనివాస్.

సునీతకి కళ్లల్లోంచి నీరు చిమ్మి పైకి వచ్చింది.

విధిలేక భర్తకిష్టమైన చీరే తీసింది కట్టుకోవడానికి!

** ** **

"ఛ. ఛ. టెండూల్కర్ అవుటయిపోయేడు. అరెరె. అదేమిటి! ద్రావిడ్ కూడా అవుటయిపోయేడు! మన ఇండియా గెలుస్తుందా! లేదా? వింటున్నావా! కూర్చో యిలాగ. చెప్తాను, విను. మొత్తం టీములో పదకొండుగురు వుంటారు. అటూ- ఇటూ వికెట్సు... అదేం అలా ముఖం పెట్టావు? వినడం ఇష్టంలేదా?"

"నాకేమిటో ఈ క్రికెట్ మ్యాచ్ తలనొప్పి బాబూ! నాకా క్రికెట్ గురించి చెప్పకండి. నాకు ఒక్క ముక్క కూడా బోధపడదు!"

"అయ్యో! ఇంతసేపూ చెప్పిందంతా నీకు అర్థం కాలేదా? ఒట్టి మట్టిబుర్ర. క్రికెట్టు గురించి తెలియకపోతే మరి దేనికి పనికివస్తావు నువ్వు? క్రికెట్టు గురించి తెలియనివాళ్ల జీవితం పూర్తిగా వ్యర్థం. అసలు నీలాంటి మొద్దు స్వరూపానికి క్రికెట్టు గురించి చెప్పడం ఏమిటి? నాది బుద్ధి తక్కువ. చెవిటివాడిముందు శంఖం వూదినట్టే!"

"పోనీ అలాగే అనుకోండి. నాకేం పోయింది! ఏవండీ అన్నట్టు మంచి పాటలొస్తాయిప్పుడు. ఒక్క అరగంట..."

"నో.నో. పనికిరాదు. వెధవపాటలు ఎప్పుడూ వింటున్నవే. కుప్పి

గెంతులు వేస్తూ తైతక్కలాడుతూ... ఏం టేస్టే నీది! అలాంటి చెత్తవి చూస్తానంటావేంటి!"

"అది కాదండి. ఇవాళ అన్నీ కొత్త సినిమాలలో పాటలే ఇస్తారు."

"అయితే ఏమిటంటావు?"

"మీ క్రికెట్టు మ్యాచ్ కొంతసేపు ఆపండి. పాటలు పెడతాను."

"అదేం కుదరదు. నేను క్రికెట్టు మ్యాచ్ చూసితీరాలి."

"కొంచెంసేపు పాటలు పెట్టుకుంటానండీ. ఇవ్వండొకసారి!"

"వీల్లేదు. నువ్వు పాటలు వినకపోతే వచ్చే నష్టం ఏమీ లేదు. వెళ్లి వంట సంగతి చూడు."

"వంట.వంట! ఎప్పుడూ నాపని వంటేనా? నేనసలు వంట కోసమే పుట్టినట్టున్నాను!"

"ఆడవాళ్లు మరెందుకున్నారు?!"

"వంటకా?"

"మరి?"

"అయితే హాయిగా ఏ వంటమనిషినో పెట్టుకోలేకపోయారా? నన్నెందుకు పెళ్లి చేసుకున్నారు?"

"మల్టీపర్పజే. ఆల్ ఇన్ వన్... నువ్వు..." ఇకిలింపుతోకూడిన నవ్వు!

"ఛీ. సిగ్గు లేదు మనిషికి!"

"ఆడదానివి.' సిగ్గు నీకుండాలి. నాకెందుకు సిగ్గు!"

"సరే కాని. అయితే పాటలు పెట్టరన్నమాట!"

"అది మాత్రం అడక్కు. తప్పు తప్పు. బుద్ధిగా వెళ్లి నీ వంట సంగతి చూసుకో."

అహం దెబ్బ తింటున్నా అణిగిమణిగి వుండడం అలవాటయిన సునీత అక్కడ్నుంచి కదిలింది.

** ** **

"ఏం కూర చేస్తావు?"

"ఏమిటి చెయ్యమంటారు?"

"నీకేం తోస్తే అది చెయ్యి!"

"బంగాళాదుంపలు మసాలా కూర చేస్తాను."


"ఛ.ఛ. అదా. నాకు పరమ అసహ్యం. వంకాయ మెంతికారం పెట్టి చెయ్యి. బాగుంటుంది."

"మీకు బాగుంటే సరా. నాకు చిరాకు ఆ కూరంటే."

"నాకూ చిరాకే దుంపల కూరంటే!"

"ఒక్క రోజుకేమిటి లెండి. ఎలాగో సర్దుకోండి."

"ఆ సర్దుకోవడం ఏదో నువ్వే చెయ్యకూడదూ!? నాకేం ఖర్మ. ఏదో



"నీకు ఇష్టాలుండవని ఎవరన్నారు? నీ ఇష్టం వచ్చినట్టు నువ్వుండు. నా ఇష్టం వచ్చినట్టు నేనుంటాను. కాని నా ఇష్టం వచ్చినట్టు నువ్వుండదల్చుకుంటేనే నాతో వుండు. లేకపోతే వెళ్లిపో. ప్రతిదానికీ నాతో ఎడీ అంటే పెడీ అని వాదిస్తావు. ఈ చదువుకున్న ఆడవాళ్లతో ఇదే తంట, అందుకే నీతో మాట్లాడ్డానికి అసహ్యం వేస్తోంది. ఇదుగో వంకాయలు ఇక్కడ పెట్టాను. వంకాయ కూర చెయ్యి."

ఒక కూర సర్దుకుని తినడానికి! నేను మగాడినే!!"

"మరి నీకేం తోస్తే అది చెయ్యి అని ఎందుకన్నారు?"

"నా ఇష్టాఇష్టాలేవో నీకు బాగా తెల్సు కదా. అందుకని నాకిష్టమైన కూరే చేస్తావనుకున్నాను".

"మీరు అన్నింటిలోనూ మీ ఇష్టం వచ్చినట్టే చెయ్యమంటే ఎలాగ? నేనూ మీలాంటి మనిషినేకదా.నాకూ మీలాంటి ఇష్టాఇష్టాలుండవా?'

"నీకు ఇష్టాలుండవని ఎవరన్నారు? నీ ఇష్టం వచ్చినట్టు నువ్వుండు. నా ఇష్టం వచ్చినట్టు నేనుంటాను. కాని నా ఇష్టం వచ్చినట్టు నువ్వుండదల్చుకుంటేనే నాతో వుండు. లేకపోతే వెళ్లిపో. ప్రతిదానికీ నాతో ఎడీ అంటే పెడీ అని వాదిస్తావు. ఈ చదువుకున్న ఆడవాళ్లతో ఇదే తంట, అందుకే నీతో మాట్లాడ్డానికి అసహ్యం వేస్తోంది. ఇదుగో వంకాయలు ఇక్కడ పెట్టాను. వంకాయ కూర చెయ్యి."

"ఆడదానికి భర్తే దైవం. భర్తే సర్వస్వం.అతనేమన్నా, ఎన్నన్నా పడి వుండాలి. భర్త లేకపోతే భార్యకి సమాజంలో గుర్తింపు వుండదు. గౌరవం వుండదు. విలువ వుండదు. ఎంత బంగారుపళ్లానికైనా గోడచేవు అవసరం. అలాగే ఎంత చదువుకున్న ఆడదానికైనా మగాడి తోడు, మగాడినీడ అవసరం తల్లీ!" అమ్మ, అమ్మమ్మ నీతిబోధలు చేసి పంపించారు సునీతని. అందుకే కళ్లంట నీళ్లు వస్తూంటే బలవంతాన ఆపుకుని భర్త చెప్పినట్టే చెయ్యడానికి సిద్ధపడింది సునీత.

** ** **

"ఏమిటివాళ చాలా హుషారుగా కనిపిస్తున్నావు. ఏంటి సంగతి?"

"ఏం లేదండీ!"

"ఆ శేఖరంతో చాలా సరదాగా మాట్లాడేస్తున్నట్టున్నావు?"

"అదా. అతనేదో అంటే నాకు నవ్వు వచ్చింది.నవ్వేను. అంతే."

"అంతలా నీకు నవ్వొచ్చేమాట ఏమిటన్నాడేమిటి?"

"అదేం మాటో జ్ఞాపకం లేదండీ."

"ఒ.కె. చెప్పడం ఇష్టంలేదు కాబోలు. దాచుకో."

"అదేమిటండీ అలా అంటారు?! నిజంగానే జ్ఞాపకం లేదు. అతను చాలా సరదాగా మాట్లాడతాడు. ఏవో జోకులేసి నవ్విస్తాడు కూడా!"

"అవునవును, వాడి బోడి జోకులకి నీ ఒక్కర్తికే నవ్వొస్తుంది! మరెవ్వరికీ రాదు. వాడెలాంటి దొంగవెధవో నీకు తెలీదు!"

"అదేమిటి? అంత పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు!"

"చేస్తే?! దొంగవేషాలు ఎక్కడికిపోతాయి!?"

"అంటే?!"

"వాడుపేరుకి ఉద్యోగం వెలగబెడుతున్నాడు.కాని ఇరవైనాలుగ్గంటలూ ఆడవాళ్లని... ముఖ్యంగా ఈనలాంటి అందమైన వాళ్లని ట్రాప్ చెయ్యాలా అనే చూస్తుంటాడు... అదే పని... వాడికి!"

"నిజంగానా?!"

"ఏం! నీకు సరదాగా వుందా?"

"ఛా.ఛా. అవేం మాటలండీ? నాకు సరదా ఏంటి మధ్యన?!"

"ఏమో?! ఎవరికి తెల్సు?"

"మీరన్నది నాకర్థం కావడం లేదు."

"పాపం. ఇంకా చిన్నపిల్లవి కదా. నోట్లో వేలు పెడితే కరవలేవు. నీకేమీ అర్థంకావు! ఇంకా విడమర్చి చెప్పాలా? వాడు ఈసారి నీతో మాట్లాడితే నువ్వు నవ్వకు. తెలిసిందా?"

"నవ్వొచ్చినా నవ్వకూడదా? మూతి బిగించుక్కూర్చోవాలా?"

"ఆ మాత్రం 'నవ్వు'ని ఆపుకోలేవూ? అయినా పరాయి మగాడి ముందు నవ్వడానికి నీకు సిగ్గుండాలి!"

"నేను అంతదూరం ఆలోచించలేదండి. పోనీ అతన్తో మాట్లాడ్డం మీ కిష్టం లేదంటే మానేస్తాను. కానీ..."

"ఏమిటి కానీ...?"

"మీరు మనింటికి వచ్చిన ఆడవాళ్లందరితోటి ఫ్రీగా, నవ్వుతూ మాట్లాడేస్తూ వుంటారు. మరప్పుడు నేనేమైనా అన్నానా?"

"నేను మగాడ్ని. నేను నవ్వినా నన్ను ఈ లోకం ఏమీ అనదు. నువ్వు ఆడదానివి. ఆడదానికి "నవ్వు" నాలుగువిధాల చేటు. అయినా వాడికీ నీకూ మధ్య ఏదో సంబంధం వుందనుకుంటారు!?!"

"మీరు నవ్వించినప్పుడు నీరజ, సుజాత, శిశిరేఖ, కల్యాణి వాళ్లందరూ తెగ నవ్వుతారు! వాళ్లూ ఆడవాళ్లే కదా. వాళ్లందరి గురించి లోకం ఏమీ అనదా?"

"నీకు ఈ మధ్యన వితండవాదన ఎక్కువైంది. నువ్వు నా పెళ్లానివి. నా ఇష్టం వచ్చినట్టు నువ్వుండాలి. నాకు వాళ్లందరి సంగతి అనవసరం. వాళ్లెవరూ నా పెళ్లాలుకారు. తెలిసిందా! అర్థం పర్థం లేకుండా నోరు వుంది కదా అని వూరికే వాగకు. చెప్పినట్టు వినడం నేర్చుకో."

మగాడి అహంభావానికి బలైపోతున్న ఎంతోమంది ఆడవాళ్లలో ఆమె కూడా ఒకర్తి! ఏం చెయ్యగలదు? దుఃఖోద్వేగాన్ని అతి కష్టం మీద ఆపుకుంది సునీత.

** ** **

"ఏవండీ! మా నాన్నగారికి వంట్లో బాగులేదట. ఫోన్ వచ్చింది."

"అయితే ఏమిటంటావు?"

"ఒకసారి వెళ్లి చూసొస్తానండీ. దగ్గరే కదా."

"ఇప్పుడా? ఇప్పుడు వద్దు. రేపట్నుంచి మా ఆఫీసులో వర్కు ఎక్కువగా వుంటుంది! ఇంటికి ఆలస్యంగా కూడా వస్తాను. నువ్వెళ్లిపోతే ఇంట్లో ఎలా గడుస్తుందనుకుంటున్నావు?"

"ఒక్క రెండు రోజుల్లో వచ్చేస్తానండీ."

"నువ్వు మరేం మాట్లాడకు. మీ నాన్నగారికి ఇప్పుడు వంట్లో బాగానే వుండివుంటుంది." వద్దామనుకున్నాను. గాని వీలు లేకపోయింది." అని ఒక ఫోన్ కొట్టు. చాలు."



"అదేమిటండీ? కన్నతండ్రికి వంట్లో బాగులేకపోయినా పంపించరా?"

"నీకు కన్నతండ్రి ముఖ్యమా? కట్టుకున్న మొగుడు ముఖ్యమా? చెప్పు!"

"............"

"పెళ్లయ్యాక ఆడదానికి మొగుడి తర్వాతే ఎవరైనా? నువ్వెళ్లిపోతే నా సంగతి ఎవరు చూస్తారే? అందులోనూ చలికాలం కూడానూ!"

"అవతల మా నాన్నగారికి వంట్లో బాగులేకపోతే మీరిలా అంటే ఎలాగండీ?"

"ఎలాగంటే అలాగే! నువ్వు మాత్రం ఇప్పుడు వెళ్లడానికి అవదు! నేను పంపించను. పొద్దున్ననగా ఆఫీసుకెళ్లిపోయి చచ్చీ చెడి చాకిరీ చేసి సాయంత్రానికి ఇంటికొస్తే కాఫీ యిచ్చే దిక్కు కూడా లేకుండా నేను ఇబ్బంది పడితే నీకు బాగుంటుందా?! నీకు మనసెలా వప్పుతుంది? నిన్నసలు దేనికి పెళ్లి చేసుకున్నది?!"

"ఇంతకీ మీరనేది ఏమిటి? పంపించనంటారు! అంతేనా?"

"అంతే."

"ఒకవేళ మీరు వద్దన్నా నేను వెళితే?!"

"ఒకవేళ అలాంటిది జరిగితే నువ్వు అక్కడే వుంటావు. మళ్లీ ఇక్కడికి రానక్కర్లేదు. అంతో ఇంతో చదువు వెలగబెట్టావు కదా. నీకు మొగుడంటే లక్ష్యం లేదే."

సునీత భర్తవైపు అదోలా చూసింది. ఆ చూపుకి శ్రీనివాస్ ఉలిక్కిపడ్డాడు.

** ** **

తర్వాత కొన్ని నెలలకి-

సునీత ఇంకా పుట్టింట్లోనే వుంది.

శ్రీనివాస్ మాత్రం మాసిన గెడ్డంతో, లంఖణాలు చేసినవాడిలా నీరసంగా అయిపోయి సునీతని తల్చుకుంటూ తన తప్పులు తెల్సుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆఖరికి వుండబట్టలేక శ్రీనివాస్ సునీతని తీసుకురావడానికి బయల్దేరాడు.

గుమ్మంలో నిలబడిన భర్తని చూసి పాపం సునీత గుండె కరిగి నీరయిపోయింది. ఒక్క అంగలో అతని వద్దకు వెళ్లింది. అంతలోనే తను పుట్టింటికి అతనికి చెప్పకుండా రావడానిగ్గల కారణం జ్ఞాపకం వచ్చింది. అతనికి ఒక్క అడుగు దూరంలో ఆగిపోయింది.

"సునీతా?" శ్రీనివాస్ కంఠం పెగిలింది.

పెళ్లయినప్పటినుంచీ అంత సౌమ్యంగా అతనెప్పుడూ పిలవలేదు. అందుకే ఆశ్చర్యంగా చూసింది.

"సునీతా!... నిన్ను నాతో తీసుకువెళ్దామని వచ్చాను. నన్ను క్షమించు. మీ నాన్నగారికెలా వుంది?" శ్రీనివాస్ తన తండ్రి గురించి అడిగినందుకు మొదట సునీత తెల్లబోయింది.

"ఎందుకు గొడవ పెట్టుకోవడం అని" బాగానే వున్నారు." అంది.

"జరిగింది మర్చిపోదాం. నేనంత దూకుడుగా ప్రవర్తించకపోవల్సింది. నువ్వు లేకపోతే నేనుండలేను సునీతా. పద. వెళ్లిపోదాం."

సునీత సూటిగా అతనివైపు.

"మర్చిపోదాం అని ఎంత తేలిగ్గా అనేశారండీ? మీరు అన్ని విధాలా మీ అవసరాలు తీర్చే బానిసగా చూసారే తప్ప నాకూ ఒక మనసనేది వుంటుందని, నేనూ మనిషినేనని ఎప్పుడైనా భావించారా? అసలా ఆలోచన ఎప్పుడైనా మీకు వచ్చిందా? పెళ్లయిన తర్వాత ఆడదానికి తన భర్త, తన సంసారం ముఖ్యమే. కాదనలేదు. కాని కూతురిగా నాకు తండ్రి కూడా ముఖ్యమేనండీ. ఇన్నేళ్లు పెంచి పెద్ద చేసి మిమ్మల్ని ప్రయోజకుడిగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులు మీకు మాత్రం ముఖ్యంకారా?! మీ నాన్నగారికి వంట్లో బాగులేదని తెలిస్తే మీరు చూడ్డానికి వెళ్లరా? ఆడదీ అంతేనండీ. "మా నాన్నకి వంట్లో బాగులేదు. రెండ్రోజుల్లో చూసి వచ్చేస్తానంటే ససేమిరా పంపమన్నారు మీరు. ఒకవేళ నేను గడపదాటినా మళ్లీ రానవసరం లేదన్నారు! అంతవరకు ఎంతో సహనంతో మీరు ఏమన్నా అణిగిమణిగి పడివున్నాను. నా పెళ్లి మీరు కోరిన ప్రకారం ఘనంగా చేసి అప్పులపాలైన మా నాన్నగారికి ఈ వయసులో జబ్బు చేస్తే సేవ చెయ్యడానికొద్దు కదా కనీసం చూసిరావడానికైనా వప్పుకోని మీ కసాయి మనస్తత్వం నేను భరించలేకపోయాను. ఆడదానికి సహనం సహజగుణం. సహనం చచ్చినప్పుడు ఆడది శక్తిస్వరూపిణిగా మారుతుంది. ఆడది అబల అనుకోవడం పొరపాటు. ఆరోజు నేను వెంటనే బయల్దేరి రాబట్టే నా తండ్రిని నేను దక్కించుకోగలిగాను." ఆమె మాటల్లో ఎంతో ఆత్మవిశ్వాసం వుంది.

శ్రీనివాస్ సిగ్గుతో తలవంచుకున్నాడు.

"సునీతా! మనుషులు దూరమైనప్పుడే మమతలు పెరుగుతాయంటారు! నీ ఎడబాటులోనే నీ విలువ నాకు తెలిసింది. నేనెంత మూర్ఖంగా ప్రవర్తించానో తెలిసి సిగ్గు పడ్డాను." అన్నాడు శ్రీనివాస్.

సునీత నమ్మలేనట్టుగా చూసింది.

"అవును సునీతా! ఇంకెప్పుడూ ఇలా మూర్ఖంగా ప్రవర్తించను. నన్ను క్షమించు!" అంటున్న శ్రీనివాస్ మాటల్లోని నిజాయితీ, అతని కళ్లల్లోని నిర్మలత్వం ఆమెకి అతనిపై నమ్మకాన్ని కలిగించాయి. అప్పటికీ "ఇంకా ఎన్నాళ్లుంటావని ఆరా తీసే ఇరుగు-పొరుగులు, బంధువులు, "అల్లుడికి ఉత్తరం రాయనా" అనే తండ్రి నిస్సహాయత ఆమెని కుంగదీస్తూనే వున్నాయి!

"ఛ. మనలో మనకి క్షమార్పణలేమిటండీ?" అంది సునీత మనస్ఫూర్తిగా.